పెట్రోల్ కోసం బారులు తీరిన వాహనదారులు

ట్రక్ డ్రైవర్ల ఆందోళనతో బంకుల వద్ద బారులు

పెద్దపల్లి, జనవరి2(నమస్తే తెలంగాణ): 'హిట్ అండ్ రన్' కేసుల్లో శిక్ష పెంపును నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల యజమానులు నిరసనకు దిగారు. దీంతో పెట్రోల్, డీజిల్ కొరత కూడా ఏర్పడే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో వాహన చోదకులు పెట్రోల్ బంకుల వద్ద క్యూ కట్టారు. ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్లు ఆందోళనతో పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోవడంతో కొన్ని బంకుల్లో మంగళవారం రాత్రి వరకే డిజిల్ నిల్వలు నిండుకున్నాయి. దీంతో జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లోని పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ డీజిల్‌లో కోసం భారీగా వాహన క్యూ కనిపించింది. పెద్దపల్లి జిల్లాలోని పెట్రోల్ బంకల సైతం పెట్రోల్ డీజిల్ ల కోసం వాహన చోదకులు ఎగబడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన భారత న్యాయ సంహిత చట్టం ప్రకారం.. హిట్ అండ్ రన్ కేసుల్లో దోషిగా నిర్ధారణ అయితే పదేళ్ల జైలు, రూ.7 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఈ కొత్త నిబంధనలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహన డ్రైవర్లు ఘటన జరిగిన తర్వాత పోలీసు లకు సమాచారం ఇవ్వకుండా పారిపోతే గరిష్ఠంగా ఈ శిక్ష విధించాలని పేర్కొన్నారు. ఈ నిబంధనను ట్రక్కులు, లారీలు, ప్రైవేటు బస్సు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరే కిస్తున్నారు. దీని వల్ల కొత్త వారు ఈ డ్రైవింగ్ వృత్తిని చేపట్టేందుకు ముందుకురారని డ్రైవర్ల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

పెద్దపల్లి టౌన్, జనవరి 2: నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు భరోసా ఇచ్చారు. శాంతినగర్ నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం భవన్‌లో ఎమ్మెల్యేను సోమవారం ఘనంగా సన్మానించారు. అతడి ఫొటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంఘ భవనం, ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇక్కడ నాయీ బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు పరమేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, ఎలిగేడు మండలాధ్యక్షుడు తంగేళ్లపల్లి రాయబోసు, పెద్దపల్లి, జూలపల్లి, సుల్తానాబాద్ ,ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల నాయకులు శ్రీనివాస్, రాజు, సత్యం, శివ, సాగర్, స్వామి, శ్రీనివాస్, అశోక్, లింగయ్య పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Bhupalpally Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bobbili Sharanya W/o Santhosh Resident of Janagam, Godavarikhani by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of Plot in Sy.No. 94/A3, Out of which an extent of 201.66 Sq.yds eq. to 168.61 Sq.mts Near H.No. 6-5-653/A, Situated at Sapthagiri Colony, of Malkapur Village, Municipal Corporation Ramagundam, Mandal Parishad Ramagundam, Distrct Peddapalli within Registration District Karimnagar and Sub District Peddapalli is Bounded By: North: Open Land of G. Sammaiah, South: Open Land of G. Venkata Subbaiah, East: 20" wide Road, West: Open Land of Others.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షల వెల్లువ

పెద్దపల్లి, జనవరి2: కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, తహసీల్దార్లు, టీఎన్జీవోలు మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి మొక్కలు, పుష్ప గుచ్ఛం అందించి ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, స్వీట్ల పంచుతూ, పరస్పరం న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అలాగే అదనపు కలెక్టర్లను వారి చాంబర్‌లో కలిసిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆపరేషన్ స్మైల్ - 10ను విజయవంతం చేయాలి

ఆపరేషన్ స్మైల్ - 10 అవగాహన పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఏసీపీ, అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 2: ఈ నెల ఒకటో తేదీన ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్-10 31వరకు కొనసాతుందని, ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి విజయవంతం చేయాలని కార్యక్రమం ఇన్‌చార్జి ఏసీపీ చిలుకూరి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం రామగుండం కమిషనరేట్‌లోప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఏసీపీ మాట్లాడారు. జీవితంలో బాల్యం దశ అమూల్యమైందని, దానిని అనుభవించడం ప్రతీ పౌరుని హక్కు అన్నారు. తప్పిపోయిన పిల్లలను వెతికి దర్పణ్ అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. ఇక్కడ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాల కార్మిక నిర్మూలన శాఖ, బాలల సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, రెవెన్యూశాఖ అధికారులతో పాటు బాల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్‌లు ఎఫర్, వహీద్, జిల్లా సంక్షేమ అధికారులు రవూఫ్‌ఖాన్, చిన్నయ్య ఉన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విజేతలకు మెడల్స్ అందజేత

ధర్మారం,డిసెంబర్ 2: ధర్మారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు క్రీడాపోటీల్ల పతకాలు సాధించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన 30 మంది విద్యార్థులు సర్టిఫికెట్లతో పాటు మెడల్స్‌ను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పీఎం షేక్ అందజేసి వారిని అభినందించారు. ఇంటర్ సెకండర్ విద్యార్థిని ఎం. శ్రావ్య జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కాగా ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నె దీన,ఉపాధ్యాయులు రాజేశం,మునిందర్,రాజు,మణికుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య,ఎంసంజీవ రావు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల దాడి అమానుషం

కోల్‌సిటీ, జనవరి 2: గోదావరిఖని మార్కండేయ కాలనీ గణేష్ నగర్ బోర్డు వద్ద రెండు రోజుల క్రితం సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ వీరగంటి నరేందర్ ఇంట్లో లేని సమయం చూసి తోటి సివిల్ కాంట్రాక్టర్లు ఇంటి మీదకు వచ్చి మహిళలను బెదిరించిన సంఘటనను 48వ డివిజన్ మహిళా సంఘం బాధ్యులు మంగళవారం ఖండించారు. మంగళవారం బాధితులను పరామర్శించారు. అక్కడే రోడ్డు పైన నిరసన తెలిపారు. సింగరేణిలో సివిల్ కాంట్రాక్ట్ పనుల్లో సమస్యలుంటే అక్కడే పరిష్కరించుకోవాలే తప్ప , ఇంటి మీదకు 40 మంది కాంట్రాక్టర్లు వచ్చి దాడి చేయడంతో పాట బెదిరింపులకు గురిచేయడంపై ప్రశ్నించారు. దాడికి వచ్చిన సదరు సివిల్ కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే తోటి మహిళా సంఘాలను కలుపుకొని ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 48వ డివిజన్ అధ్యక్షురాలు లీలా వడి, అరుణ, రజనీ, కనక మహాలక్ష్మీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోరాట యోధుడు బర్ధన్ బాటలో నడవాలి

కోల్‌సిటీ, జనవరి 2: పోరాట యోధుడు కామారెడ్డి బర్ధన్ ఆశయాలను బతికిస్తూ ఆయన చూపిన బాటలో కార్యకర్తలు నడవాలని సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ అన్నారు. స్థానిక భాస్కర్ రావు భవన్‌లో మంగళవారం బర్ధన్ 8వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాకబ్ రాసిన గజల్ పాటను కన్నం లక్ష్మీనారాయణ పాడి అలరించారు. గోవర్ధన్, గోసిక మోహన్, తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ,రమ, కనకయ్య, చంద్రశేఖర్,రాజు య్య, సూర్య, నవీన్, గౌస్, కనకరాజు, జైపాల్ రెడ్డి, జగదీశ్వర్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

CHANGE OF NAME

★ I, VANCHA MAHENDER, S/o. Vancha Raji Reddy, R/o. 1-69, Deshrajpally, Ramadugu, Karimnagar, TS, Changed My Name as VANCHA MAHENDER REDDY, S/o. Vancha Raji Reddy.
NT-319315

★ I, KOMMU CHANDRAIAH, S/o. Kommu Lingaiah, R/o. 5-97, Mallareddipet, Rajanna Sircilla, TS. Changed My Name as KOMMU CHANDRAM, S/o. Kommu Lingaiah.
NT-319315

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తాం

ధర్మారం : మాట్లాడుతున్న విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఓదెల : దరఖాస్తులు స్వీకరిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

ధర్మారం,డిసెంబర్2: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. పత్తిపాకలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు హాజరై మాట్లాడారు.అర్హులందరికీ స్కీంలు వర్తింపజేస్తామని పేర్కొన్నారు. ఈనెల 6లోగా దరఖాస్తు చేయనివారు తర్వాత పంచాయతీ కార్యాలయాల్లో అందించాలని ప్రజలను కోరారు. పత్తిపాక గ్రామానికి ఎస్సారెస్పీ నూతన కాల్వల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని.. దీనిపై రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డీఎస్పీ ఏదుల్ల కిషోర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ కుమార్‌ను సన్మానించారు.గ్రామ సభకు సర్పంచ్ బద్దం సుజాత రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ప్యాక్స్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ అజయ్‌పాల్‌రెడ్డి, ప్రజా పాలన నియోజకవర్గ అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రజిత, ఎంపీడీవో భీమ జయశీల, ట్రాన్స్‌కో ఏఈ ఎండీ ఖాసీం, వెటర్నరీ డాక్టర్ శాకాపురం కిషోర్, ఉపసర్పంచ్ బండారి శ్రీనివాస్ ఉన్నారు.

ఆరుగ్యారంటీలను అమలు చేస్తాం

ఓదెల, జనవరి 2: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. రూపునారాయణపేటలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు హాజరై అర్జీలు స్వీకరించారు. కాగా తొలిసారి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ రోడ్డు మంజూరు చేస్తానని, అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లి రూరల్, జనవరి 2: మండలంలోని రంగాపూర్, తుర్కలమద్దికుంట, కాసులపల్లి, సబ్బితం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్ల నేతృత్వంలో వివిధ శాఖల సిబ్బంది ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. సబ్బితంలో ఎమ్మెల్యే విజయరమణారావు దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు..

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి 2: కాల్వశ్రీరాంపూర్, పెగడపల్లి, వెన్నంపల్లి, పెద్దంపేట, పెద్దరాత్‌పల్లి, తారుపల్లి లో ప్రజాపాలన గ్రామ సభలు జరిగాయి. కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి, పెగడపల్లిలో నిర్వహించిన సభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. హుస్సేన్‌మియా పరీవాహక ప్రాంత రైతులు అధైర్యపడవద్దని, ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీరు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. జీవో 317ను సవరించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పెద్దరాత్‌పల్లి, పెగడపల్లి గ్రామాల్లో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ దరఖాస్తుల స్వీకరణ పక్రియను పరిశీలించారు. సభల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. జనవరి 6 వరకు దరఖాస్తులు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ను సర్పంచ్ ఓరుగంటి కొమురయ్యగౌడ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డీఏవో ఆదిరెడ్డి, తహసీల్దార్ జాహిద్‌పాషా పాల్గొన్నారు.

పెద్దపల్లి : దరఖాస్తు తీసుకుంటున్న కలెక్టర్

కొనసాగుతున్న ప్రజాపాలన

సుల్తానాబాద్/సుల్తానాబాద్ రూరల్, జనవరి 2: ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల కోసం ప్రజలను నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. మున్సిపల్ పరిధిలోని 7, 8వ వార్డు ప్రజల నుంచి కౌన్సిలర్లు కూకట్ల గొపి, చింతలక సునీతరాజు, కమిషనర్ మల్లికార్జున్ అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ ఏఈ శంకర్ ఉన్నారు. సుల్తానాబాద్ మండలంలోని అల్లీ పూర్, రామునిపల్లి, గట్టెపల్లి, బొంతకుంటపల్లి, నర్సయ్య పల్లి, నీరు కుళ్లలో అధికారులు ప్రజా పాలన సభలు నిర్వహించారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

రామగిరి మండలంలో..

రామగిరి, జనవరి 2 : మండలంలోని బేగంపేట, పన్నూర్ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జనవరి 2 : పెద్దాపూర్‌లో నిర్వహించిన ప్రజా పాలన సభలో 1276 మంది, కీచులాటపల్లిలో 188 మంది దరఖాస్తులు అందజేశారు. .

మంథనిలో..

మంథని,జనవరి 2: మంథని పరిధి గంగాపురిలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో వార్డు, మున్సిపల్ కార్యాలయంలో 11వ వార్డులకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.ఈ రెండు సెంటర్ల నుంచి మొత్తం 789 దరఖాస్తులు వచ్చినట్లు పాల్గొన్నారు.

మంథని రూరల్‌లో..

మంథని రూరల్, జనవరి 2: మండలంలోని ఆరెంద, మల్లారం, పుట్టపాక, నగరంపల్లి, పోతారం, ఉప్పట్ల, బిట్టుపల్లి, గద్దలపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి 2740దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటితో పాటు ఇతర దరఖాస్తులు 526 వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ముత్తారంలో...

ముత్తారం, జనవరి 2: మండలంలోని సీతంపేటలో 284, దర్యాపూర్‌లో126 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ అధికారుల, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రామగుండంలో 25వేల పైగా దరఖాస్తులు

కోల్‌సిటీ, జనవరి 2: రామగుండం నగర పాలక సంస్థ పరిధి లో ప్రజా పాలన వార్డు సభలు కొనసాగుతున్నాయి. మంగళ వారం సాయంత్రం 6 గంటల వరకు నాటికి రామగుండం కార్పొరేషన్‌లో 25వేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయి. కాగా మంగళవారం 25, 26, 27, 28, 30, 31, 32 డివిజన్లలో వార్డు సభలు జరిగాయి. నగర పాలక మేయర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ నాగేశ్వర్ సభలను ప్రారంభించారు. కాగా, బుధవారం ఉదయం 33, 34, 35, 36 డివిజన్లలో, మధ్యాహ్నం 37, 39, 40 డివిజన్లలో వార్డు సభలు జరుగుతాయని కమిషనర్ తెలి పారు. 38వ డివిజన్ వార్డు సభను 5వ తేదీకి మార్చినట్లు తెలి పారు. ఆ డివిజన్ ప్రజలు గుర్తించాలని కోరారు.

ఆరు గ్యారంటీలు ఇవ్వకపోతే నిలదీస్తాం

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాలను ఇవ్వకపోతే నిలదీస్తామని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. ఈమేరకు మంగళవారం ఆ డివిజన్ పరిధి ఆర్టీసీ కాలనీలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను ఆమె కమిషనర్ నాగేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు .

పథకాల వర్తింపునకే దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి, జనవరి2: అర్హులకు ప్రభుత్వ పథకాల వర్తింపునకే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ తెలిపారు. పెద్దపల్లి 19వ వార్డు పరిధిలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిం చిన వార్డు సభను కలెక్టర్ సందర్శించారు. అర్జీల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. అర్జీదారులు, అధికారులతో మాట్లాడారు. దరఖాస్తులను ప్రతిరోజు ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పెద్దపల్లి బల్దియా చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్ బెక్కం అంజమ్మ, నాయకుడు బెక్కం ప్రశాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

8న రామగుండంలో ప్రజావాణి

ఈనెల 8న సోమవారం కలెక్టరేట్‌తో పాటు రామగుండం బల్దియా కార్యాలయంలో ఉదయం 10 : 30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహిస్తామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అర్జీలు స్వీకరిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి, జనవరి2: కన్నాల, గుడిపల్లిలో ప్రజాపాలన సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. కన్నాలలో 1200 మంది, గుడిపల్లిలో 600 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొప్పుపుష్పలత, మల్కచంద్రకళ, ఎంపీటీసీ గంగాధర రమేశ్ పాల్గొన్నారు.

కేటీఆర్‌కు మొక్కను అందిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధు

కేటీఆర్‌ను కలిసిన పుట్ట మధు

మంథని, జనవరి 2: బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 2024 నూతన సంవత్సరానికి పురస్కరించుకొని హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి కేటీఆర్ పుట్ట మధూకర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలని సూచించారు

ఆటలతో మానసికోల్లాసం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి, 2: క్రీడలు శారీరక మానసికోల్లాసానికి దోహదపడుతాయని గోదావరిఖని ఒకటో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ దుర్గం గణేశ్ అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిత్యం కోర్టు కేసులతో బిజీగా ఉండే న్యాయవాదులు ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడల్లో పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తి క్యారమ్స్ పోటీలను ప్రారంభించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శిలు మేడ చక్రపాణి, ప్రధానకార్యదర్శి బొడ సమ్మయ్య, నాయకులు ప్రదీప్‌కుమార్ ఎండీ ఉమర్, ముచ్చకుర్తి కుమార్, గోశిక ప్రకాశ్, క్రీడ సాంస్కృతిక కార్యదర్శి రంగు శ్రీనివాస్, న్యాయవాదులు సీహెచ్ వైలజ, పెట్టం శ్రీనివాస్, కుడికందుల భూమయ్య, మురళి, తదితరులు ఉన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి

ఘనంగా శోభాయాత్ర

శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

మంథని, జనవరి 2: అయోధ్య శ్రీ రామాలయ ఆవిష్కరణ మహోత్సవానికి సంబంధించిన తలంబ్రాలను ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో మంథని మునిసిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్‌లో మంగళవారం వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈనెల 22వ తేదీన ఉదయం 11గంటలకు అయోధ్య శ్రీ రామ మందిరంలోని విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో శ్రీ రామ మందిర అయోధ్య తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా శ్రీరాముడి తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సంస్థలు, భక్తులు పాల్గొన్నారు.

కార్యవర్గం

మంథని, జనవరి 2: ఎలక్ట్రానిక్ మీడియా మంథని డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా జంజర్ల శంకర్, అధ్యక్షుడిగా పినగాని శ్రావన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిట్టమెల్ల సంతోష్, ఉపాధ్యక్షులుగా మాచిడి కిరణ్, జగన్ గౌడ్ కోశాధికారిగా మాచీడి రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా రావికంటి సతీశ్, కార్యవర్గ సభ్యులుగా మూగ శ్రీకాంత్, శివ ప్రసాద్, తూర్పాటి రాము, మాచీడి ప్రదీప్ గౌడ్, పెరుగు రాకేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తమ నియామకానికి సహకరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభం

రామగిరి, జనవరి 2 : మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి కల్వచర్ల నుంచి లద్నాపూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రధాన రహదారి నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వం రూ. 34 కోట్లు మంజూరు చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయిన విషయం విధితమే. త్వరగా పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టుతున్నట్లు తెలిపారు.

షీ టీమ్‌పై అవగాహన

జ్యోతినగర్, జనవరి 2: రామగుండంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం షీ టీమ్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. షీ టీమ్ పెద్దపల్లి జిల్లా ఏఎస్ఐ మల్లారెడ్డి, స్నేహలతలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో ప్రేమ పేరిట వేధింపులు, బస్సు ప్రయాణంలో అసభ్యకరంగా ప్రవర్థించినా, ఇతర వేధింపులపై 6303923700 షీ టీమ్ సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. అపద సమయంలో మహిళలకు షీ టీమ్‌కు మీకు అండగా ఉంటుందన్నారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు జగదీశ్వర్, అనిత, అయేషా, అమీనా, నివాళి ఉన్నారు.

లద్నాపూర్ వైన్ షాప్‌లో చోరీ

రామగిరి, జనవరి 2 : లద్నాపూర్‌లోని మహాలక్ష్మి వైన్ షాప్‌లో మంగళవారం చోరీ జరిగినట్లు షాప్ యాజమాని దాడి